మహాప్రస్థానం



శ్రీశ్రీ

శ్రీ శ్రీ ప్రచురణలు
1, సౌత్ బ్యాంక్ రోడ్, మందవెల్లి
చెన్నై - 600 028

Sri Sri - *Mahaprasthanam*
First Edition : 1981 Printed in London

శ్రీ శ్రీ ప్రచురణలు : 3

శ్రీ శ్రీ ప్రచురణలు
మొదటి ముద్రణ : మే, 2000

ప్రతులు : 1000

వెల రూ: 100-00

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞానభవన్,
బ్యాంకు స్ట్రీట్, హైదరాబాదు-500 001.
విశాలాంధ్ర బుక్ హౌస్
హైదరాబాదు, (సుల్తాన్‌బజార్, అబిడ్స్),
విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం,
హన్మకొండ, గుంటూరు, తిరుపతి, కాకినాడ.

విషయ సూచిక (౩వ పేజీ

(కొంద

పుట

నా మాట (నాయన

లండన్ నగరంలో వెలువడుతున్న "విద్
యాభూమి ప్రవాసాంధ్ర" పత్రికకు నా "స్వప్రస్థా
గీతాలను రికార్డు చేసి, నా కంఠధ్వని
ఉన్న Cassette లను పంపి, నా స్వంత దస్తూ
రీతో వ్రాసిన గీతాలను facsimile రూపంలో
ప్రచురించి సంస్కృతిని పెంపొందించిన
ప్రవాసాంధ్ర సంపాదకులు
డా. కృష్ణమూర్తి గారు.
ఇప్పుడు సమగ్ర మోనాలిసా సంకలనంగా
ప్రచురిస్తున్నారు. "నా భక్తి గీతాలకు ఇది
సంపూర్ణ రూపం." అని "ఇష్టమైనా.

ఈ ప్రవాసాంధ్ర సంకలనం రూపొందడా
నికి ఎంతోమంది సాయం చేశారు. ఇక్క
డి నా మిత్రులు తెలుగు వారు సహకరించా
రు. అందులో ముఖ్యులైన వారి పేర్లు
చెప్పుకోవాలి. "ప్రభ" వారపత్రిక
లో నేను వ్రాస్తుండగా "ప్రజా" (ప్రజాస్వా
మ్యవాదం) అనే పత్రికలో ప్రచురించిన
ఎం. ఎ. విశ్వనాథ, "మోనాలిసా" సంపాదకుడు

శ్రీయుతు

మహాప్రస్థానం గీతాలు మరి చలనచిత్ర
గీతాల రచించాను. దేని వల్ల ఆనందించారు?"
అని ప్రశ్నించారు. అందుకు నా జవాబు, "నా
సాహిత్య సామర్థ్యాలు చెందాను" అని!

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
... మహాప్రస్థానం గీతాలు [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

(ఖర

అయింది. దాని తరువాత బాంబరగల్లి
“రక్తసంధ్య” పూర్తి చేశాను. మరుసటి
నెల “ప్రారంభం” అని ఇది తెలియజేసింది.

1940లో నేను “మహాప్రస్థానం” ప్రైవేటుగా
సిద్ధం చేశాను. ఇలాంటి గొప్ప సంగీతాన్ని
ఎవరినో కాని ప్రపంచం తనకే అందించలేం
అనుకున్నాను. ఆ తర్వాత (1938లో 25వ ఏట)
“ఓ మహాత్మా వెలుగు నీవలనా! నిద్ర” అనే
గీతం సిద్ధం చేశాను. తర్వాత 1950
నాటికి నాకు మొదటి ముద్రణ వాతే “నవ్వు
నవ్వు” అనే ఆలోచన వచ్చింది కానీ సాహిత్యంలో
మరి ముద్రణ వెలుగు చూసింది. అది నా
నవలలన్నిటి నా అభిప్రాయం కానుక. జేమ్స్
జాయిస్ Ulysses లాంటి ఉత్తమ నవలల్ని
ఏ సాహిత్యంలో చూడలేదు.

ఆ తర్వాత “మహాప్రస్థానం” ముద్రణ
విశాఖపట్నం ప్రచురణల కొన్ని రచనలు
పూర్తి చేస్తూ ఉండగా. అందుకే జ్ఞాపక
శక్తిగా నిలిచిన మహాకవి అభిమానులకి

ననుకున్నాను. నిజంగా శ్రీ పురిపండా వారి బుద్ధి
నవారంగా ఉంది: 'మహాప్రస్థానం మనయుగపు
తెలుగులో వచ్చిన విశిష్ట మహాకావ్యం.' అని సం
పాదకులు అన్నారు: 'నాకు తెలిసినంతమట్టుకు
హృదయాలను హృదయపూర్వకంగా 'కవితా! ఓ కవితా!' అంత
గొప్ప గేయం రాలేదు" అని. మహాప్రస్థానంలో కవితల్లో ఉన్న
ప్రాధాన్యం ఉంది. ఇది నా సొంత అభిప్రాయం. సొంత గొం
తుక. కవితా ప్రస్థానంలో అభిప్రాయం ఎప్పుడూ ఇవ్వ
దు కనీ వినీ ఎరగని రాత్రి పక్షి ఇది!

ఒకసారి గోరాశాస్త్రి నాతో, "శ్రీశ్రీ! నువ్వు వ్రాస్తున్నావు అంటావు. నా ఉద్దేశం మాత్రం ఇది! నీ నాలుగు పుస్తకాలు రాశావు అంతే కన్న నేను గొప్పవాణ్ణి" అన్నారు. "నా ఉద్దేశం కూడా అదే!" అన్నాన్నేను.

"మహాప్రస్థానం" గీతాలన్నీ 30 లలో రాసినవి. ("నిజంగానే," "కవితా! ఓ కవితా!" 41 లో, "దేశం" 47లో రాసినవి.) 30 నుంచి 40 దాకా సాగిన దశాబ్దాన్ని పాశ్చాత్యులు Hungry Thirties అంటారు. అప్పుడే తెలుగువాళ్ల ప్రా

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] 1933 [illegible]

(పది

దర్శనాలు సమస్యలుగా కనిపించే విశ్వసించాలి.
దీనిలో సమకాలీన ప్రతిష్ఠ విమర్శలు సాహి
త్య శాస్త్రాలకు 'ద్రాక్షాపాకం' ఉపయోగించాం.
దీని తర్వాత వెయ్యి సామ్రాజ్యవాద వ్యాప్తికే.
దీర్ఘంగా మనం బంధాలను తెలు. బంధాలు
మంచి పెంపు వల్ల దాని కలిసి సమర్థించుకొని
కలిసి కొత్తగా. బంధాల సమర్థిస్తూ నా
సిద్ధాంతం క్రమేపీ ఎలా వలసింది.

Classicism గురించి Herbert Read ఇలా అన్నాడు: "Classicism, let it be said without further preface, represents for us now, and has always represented, the forces of oppression. Classicism is the intellectual counterpart of political tyranny. It was so in the ancient world and in the medieval empires; it was renewed to express the dictatorships of the Renaissance and has ever been the official creed of capitalism."

ప్రకాశం

[illegible]

[illegible]

నది అంతర్వాహినిలా [illegible]. "[illegible]

[illegible]

నేను అంతర్వాహినిలా [illegible]

[illegible] నా యిల్లు, నా దేశం [illegible]

[illegible]

[illegible]

ప్రపంచం. ఆ [illegible] నా యిల్లు, నా దేశం [illegible]

[illegible]

[illegible]. [illegible]

[illegible] అంతర్వాహినిలా [illegible]

[illegible]

[illegible].

"మన ప్రపంచం" అనే [illegible]

[illegible]. "[illegible]

మన ప్రపంచం! [illegible]!

[illegible]. [illegible]

[illegible]. [illegible]

([illegible]

[illegible]. [illegible] [illegible]
[illegible]. [illegible]. [illegible]
“విప్లవం” అంటున్నారు.

“మరో ప్రస్థానం” లో [illegible]
[illegible], విప్లవ [illegible]. విప్లవ [illegible]
[illegible]. “విప్లవ సాహిత్యం” అంటే ఏమిటి? నా
[illegible] విప్లవం [illegible]
[illegible] కాదు!

ఇక నా మాట. ఇక నా [illegible]
[illegible]
[illegible],

ఉంటాను. శ్రీ. శ్రీ.

[illegible]: [illegible] “మరో
ప్రస్థానం” [illegible]. [illegible], [illegible]
[illegible]. [illegible] సాహిత్యం ([illegible])
[illegible] chronological order [illegible]
[illegible]. [illegible] “మరో ప్రస్థానం”

[illegible], } ఇట్లు; “[illegible]” [illegible].
15-12-'80 }
శ్రీ. శ్రీ.

బాపు మాట (పరమాణ

నవయుగ కవితకు శ్రీకారం చుట్టిన కవి శ్రీరంగం శ్రీనివాసరావు గారు. ఛందోబందోబస్తుల్ని ఛేదించేముందు వాటిపై, మాటపై తన పలుకుబడిని నిరూపించి, ప్రభుత్వం స్థాపించి, అదీ ఇదీ తెలుసు నాకు – ఇదే మంచి మీకు – అని సాధికారంగా ప్రకటించి జెండా ఎగరేసిన విప్లవకవి శ్రీశ్రీ. రేపటి రోజుకు ఊపిరి శ్రీశ్రీ. ఈ తెలుగువాడి జీవనాడిని, మాటవాడిని కవితవేడిని లోకమంతటా సహృదయాలలో పలికించే ఉద్యమపు మహాప్రస్థానం – విదేశాంధ్ర ప్రచురణల ఈ ప్రచురణ.

మన దేశంలో రెండు శతాబ్దాలు జెండా ఎగరేసి దించిన దేశంలో – ఇండియన్ జెండా – కాదు – తెలుగు జెండా ఎగరేస్తున్న గూటాల కృష్ణమూర్తి గారికీ, మహాకవి శ్రీశ్రీ గారికీ —
నా జోహార్లు.

(ప్రణామాలతో

ఆర్థర్ రాఖామ్, రెజినాల్డ్ క్లీవర్, గిల్బర్ట్ విల్కిన్సన్ E.H షెపర్డ్, ఇల్లింగ్‌వర్త్ వంటి 'గీతోపనిషత్' అథారిటీలు, పసిబిడ్డల కోసం ఫెయిరీ టేల్స్ నించి బ్రహ్మాండం దాకా అద్భుతమైన 'గీతా'రచనలు చేసి సిద్ధులై, జగత్ప్రసిద్ధులై, చిత్రకళకు పెద్దబాలశిక్షలై వేద్యులై, చిరంజీవులై విలసిల్లే గురుతుల్యులు వెలసిన దేశంలో అచ్చయే ఇంకో గొప్ప పుస్తకానికి నేను బొమ్మలు గీయడం నా అదృష్టం.

నిన్న, నేటి యురోపియన్ చిత్రకారుల చరిత్ర ఆకళించుకున్న కృష్ణమూర్తిగారు నాకు ఇంత గొప్ప గౌరవం ఇచ్చినందుకు అనేకానేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను

బాపు

పదిహేను

యోగ్యతా పత్రం

ఇది మహాప్రస్థానం సంగతి కాదు. ఇదంతా చెలం గోడు. ఇష్టంలేనివాళ్ళు యీ పేజీలు తిప్పేసి (దీంట్లో మీ సెక్సుని ఉద్రేకించే సంగతులు ఏమీ లేవు) శ్రీ శ్రీ అర్ణవంలో పడండి. పదండి ముందుకు. అగాధంలోంచి భైరవులు వెల్లువలై మొహానకొట్టి, ఉక్కిరి బిక్కిరై మహామహోగ్ర చెవులు గింగురుమని నిల్చిన కాళ్ళకింది భూమి దొలుచుకుపోతో వుంటే, ఆ చెలమే నయమని వెనక్కి పరిగెత్తి చూస్తారు.

తన కవిత్వానికి ముందుమాట వ్రాయమని శ్రీ శ్రీ అడిగితే, కవిత్వాన్ని చూచేవాళ్ళు తన దగ్గర లేరన్నాడు చెలం. 'చూచవద్దు అనుభవించి, పులకరించ'మన్నాడు శ్రీ శ్రీ.

చెలం చూశాడు, మాట్లాడాడు. కాని శ్రీ శ్రీ ని ఎరగడు. రుక్మిణీనాథశాస్త్రి ఒక ఉదయం వచ్చి –

"ఇదేమిటి, ఈ మూల స్త్రీ ల కోసం ఇట్లా మూలుగుతున్నారు? శ్రీ శ్రీ పద్యాల వేగంతో ప్రపంచపు పాత దుమారమంతా వూడ్చుకుపోతోవుంటే!"

"హృదయాల మీది పెంకులు పగిలిపోతున్నాయి, భైట వినబడుతున్నాయి. ఇట్లారండి, రోడ్డుమీదికి" అన్నాడు.

అంతవరకు శ్రీ శ్రీ కవిత్వాన్ని ఎరక్కపోవడం చెలంలో క్షమించతగిన విషయం కాదు. కాని చాలా వాటికి క్షమించాలి చెలాన్ని.

కవిత్వాన్ని, ముఖ్యంగా తెలుగు కవిత్వకన్యల్ని చూస్తే చెలానికి *Impatience*, అనుమానం. శబ్దసౌందర్యంతో తృప్తిపడి సంతోషించమనిందే కాని, చెప్పేదానికి అర్థం వెతకడం అవివేకం అని. కాని నీరసపు కళాచతురులుమల్లే అందాన్ని దూరంనించి చూచి సంతోషించి, విచారించి, తప్పుకోడం చెలానికి చాతకాదు. తను చెప్పదలుచుకున్న సంగతి తనకే స్పష్టంగా తెలీనప్పుడు తన చాతగానితనాన్ని, అర్థ అస్పష్టతనీ ఛందస్సు చీరల వెనకా, అలంకారాల మధ్యా, కఠినపదాల బురఖాలలోనూ దాచి మోసగించాలని చూస్తాడు కవి – ముఖ్యంగా సహజ సౌందర్యం తక్కువైనప్పుడు! సులభంగా, సూటిగా చెప్పేసి, ఇంత ధ్యానానికీ, మౌనానికీ, కార్యాలకీ, విజయాలకీ వ్యవధి నివ్వరాదా అని చెలం కోర్కె, ఆ పని స్త్రీ లూ చెయ్యరు, దేశనాయకులూ చెయ్యరు, కవులూ చెయ్యరు – ఒక్క, శ్రీ శ్రీ తప్ప. కవిత్వంలోనూ, జీవితంలోనూ *economy of words and thoughts* లేకపోవడం దేశభక్తికన్న హీనమైన పాపం. ఆత్మలోకంలో దివాలా.

తనకీ, ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవి చేసే అంతర్, బహిర్ యుద్ధాలావే

కవిత్వమంటాడు చెలం. అందువల్లనే దిక్కుల్ని, దేవుల్ని అధికారుల్ని ధిక్కరించి ప్రశ్నించే శ్రీ శ్రీ పద్యాలు అంత అభిమానం చెలానికి. నెత్తురూ, కన్నీళ్ళూ కలిపి కొత్త *Tonic* తయారుచేశాడు శ్రీ శ్రీ యీ వృద్ధ ప్రపంచానికి.

హృదయం ఎలా కంపిస్తే ఆ కంపనకి మాటల రూపాన్ని యివ్వటం అతనికే తెలుసు, మాటల్ని కత్తులూ, యీటెలూ, మంటలుగా మార్చటం అతనికే చేతనవును. పద్యాలు చదువుతోంటే, ఇవి మాటలు కావు, అక్షరాలు కావు – ఉద్రేకాలు, బాధలు, యుద్ధాలు – అతని హృదయంలోంచి మన హృదయంలోకి *direct* గా పంపిన ఉత్సాహాలు, నెత్తురు కాలవ అనిపిస్తుంది.

ఎందుకంటే –

కృష్ణశాస్త్రి తన బాధని అందరిలోనూ పలికిస్తే శ్రీ శ్రీ అందరి బాధనూ తనలో పలికిస్తాడు.

కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీ శ్రీ బాధ.

(2)

శ్రీ శ్రీ కవిత్వము, పాల్ రోబ్సన్ సంగీతమూ ఒకటే రకం అంటుంది పారిస్. ఆ రెంటికీ హద్దులూ, ఆజ్ఞలూ లేవు, అప్పుడప్పుడు లక్షణాలనూ, రాగాలనూ మీరి చెవి కీచుమనేట్టు ఇద్దరూ అరుస్తారు. ఏమీ రసం లేకుండా *flat* గా ఎక్కడికో, ఏమీ చేతకాని వాళ్ళమల్లే జారిపోతారు. కాని ఆ అరుపుల్లో, చీకట్లో మొహాలు, తోకలూ కనపడక నొక్కుకునే ప్రజల రొద, గాలిదెబ్బల కింద ఎగిరిపడే సముద్రపు తుపాను గర్జనం, మరఫిరంగుల మరణధ్వానం గింగురుమంటాయి. కంఠం తగ్గించి వినపడకుండా తగ్గుస్థాయిలో మూలిగారా, దిక్కులేని దీనుల మూగవేదన, కాలికింద నలిగిన చీముల కాళ్ళువిరిగిన చప్పుడు, నీళ్ళులేక ఎండుతున్న గడ్డిపోచ ఆర్తనాదం వినిపింపచేస్తారు. బుద్ధివున్న వాడెవ్వడూ అతనిది సంగీతమని కాని, ఇతనిది కవిత్వమని కాని ఒప్పుకోడు; ఒప్పుకోటమూ లేదు. ఎందుకంటే యీ యిద్దరి *appeal* బుద్ధిని, వివేకాన్ని, కళానిబంధన్ని మించిన ఏ అంతరాళానికో తగులుతుంది – ఆ అంతరాళం అనేది వున్నవాళ్ళకి. కీర్తి మర్యాదల్ని పగ్గాలతో కొలుచుకుంటూ అగచాట్లు పడి కులికే మనుముకి ఆత్మ ఎన్నో మందపు ఇనపపొరల వెనక అణిగి చచ్చి, కొనవూపిరితో ఆరిపోలేక మిణుకు మిణుకు మంటూ వుంటుంది. అటువంటివాళ్ళకి ఉత్త అర్థంలేని న్యూసెన్సుగా తోస్తాయి శ్రీ శ్రీ పద్యాలు. సొంత ఇల్లు, అణగారిన భార్య, ప్రతి సంవత్సరం పై క్లాసులోని వెళ్ళే కొడుకూ,

bank-account, కొట్టిపోని ఆవృతో తృప్తిపడే సంసారుల శాంత హృదయాల మీదినుంచి యీ గీతాల్లోని ఉద్రేక ఉత్సాహాలు విశాఖపట్నం సముద్రంలో నల్లరాళ్ళమీద అలలు విఫలమైనట్లు దొర్లిపోతాయి. తాంబూలం వేసుకుంటూ, పుస్తకాన్ని మూసిపెట్టి "దేనికోసం? ఎందుకు? ఏమిటి కావాలంటాడు? ఏమిటి ఈ వేదన పాపం?" అని కొంచెం ఆలోచిస్తారేమో!

ఇదీ సాధారణంగా కల్చెర్డు రీడర్సు సంగతి.

కవుల సంగతి వేరు. ఉత్తమ కవిత్వం ఎప్పుడు ప్రచురిత మవుతుందా అని వెయ్యికన్నులతో కనిపెడుతూ వుంటారు. కనపడ్డదా, ఆనాటినుంచి అతి శ్రద్ధగా ఆ కవిత్వాన్ని గురించీ, కవిని గురించీ ప్రచారం మొదలు. సారస్వత పోషకులతో ఉచితులతో ఎట్లాగో ఓలాగు ఆ కొత్త కవిత్వాన్ని సంభాషణలోకి తీసుకునివచ్చి వ్యక్తి కాల పరిస్థితులను బట్టి చప్పరించడమూ - తమ కావ్యాలనించో, ఇతర కావ్యాలనించో, సంగ్రహించబడిన దనడమూ - విప్లవకారణ్ణనడమూ -నిర్జీవమనడమూ - కవిని గురించి చాల *righteous indignation* తోనో, జాలిపడుతోనో, చాల సానుభూతి, దయా వున్నట్లు ప్రవర్తించడమూ వీళ్ళ టెక్నిక్.

"శ్రీ శ్రీ కవిత్వాన్ని గురించి మీ అభిప్రాయం చెప్పండి" అని కవిని అడిగారా, అతను "దానికేం చాల బావుంటుంది. ఓ బాగా వ్రాస్తాడు. నేను అతన్ని కూడా బాగా ఎరుగుదును. నా అభిప్రాయం ఏమిటంటే -" అన్నాడా, అతను చాల సన్నిహిత ప్రియమిత్రుడన్నమాట కవికి. చిరునవ్వుతో శ్రీ శ్రీ విషయమై మీ కళ్ళలో కారం కొట్టి పోతున్నాడు. పొగడ్తలతో మీ నోట్లో విషం కక్కిపోతున్నాడు జాగ్రత్త!

శ్రీ శ్రీ కవిత్వానికి *Motive springs* చూపుతాడు ఆ మిత్రుడు. తప్పదు.

"ఆకలిపాట... కటిక దరిద్రుడు అతను - తిండిలేక వీధులు తిరిగాడు... పాపం" అంటూ ప్రపంచపు సరిహద్దుల్ని వూగించాలని ప్రయత్నించే అతని హృదయోద్రేకాన్ని *explain* చేస్తాడు.

నిజమా? నిజమైతే శ్రీ శ్రీ "ఆకలేసి" నక్షత్రాలు అదరిచూసే "కేకలేశాడు."

ఈ కవికి ఆకలివేస్తే ర - గారి యింటికెళ్ళి శ్లాఘించి భత్య ఖర్చు తెచ్చుకుని, భోజనం చేసి ప్రియురాలి మీద గీతం వ్రాశాడు.

అబద్ధాలతో, స్తోత్రాలతో, వంచనతో, అనుకూల దుష్ప్రచారంతో, ఆత్మశ్లాఘనతో దేశంమీదపడి బతుకుతున్న యీ *Parasite* కవివరేణ్యులు శ్రీ శ్రీ ని విమర్శించడానికి సాహసిస్తున్నారు. 'అభివృద్ధికి తగినవాడవు' అని ఆకాశమంత ఎత్తుగా వుండే అతని వీపుతట్టి చూస్తున్నారు.

పద్దెనిమిది

ప్రపంచంలో ఈనాడు ప్రతిదేశంలోనూ నూతన యుగధర్మాలకోసం ధర్మయుద్ధం చేసే వీరులు ఈనాడూ పడుతున్న ఘోరమైన అగచాట్లు చూస్తే, అనాదిగా తనకోసం ప్రయత్నించే *dreamers* మీద ఈలోకం వర్షిస్తున్న కర్కశత్వం, వరించి ఆవేశించి *rotten channels* యీనాటి సారస్వత సభాపతులు.

తాము బతికివున్న కాలంలో పాత వాంగ్మయం మీద తిరగబడ్డ యీ బతికివున్న శవాలు ఈనాటికీ తాము ముప్పైయేళ్ళక్రింద చేసిన తిరుగుబాటు ఇతరుల ఖర్చుమీద కాఫీ యిస్తేనే ముందు *Inspire* ఐ ప్రగల్భాలు పలికే యీ రసికులు, తాము తెచ్చిన సంస్కారమే యింక సారస్వతానికి శాశ్వతావధి అని నిరూపించి, ఉప్పొంగి తెలుగు ప్రపంచాన్ని పావనం చెయ్యడానికి మీదికి ఉరికే భగీరథ ప్రవాహాన్ని ఊరి రబ్బిష్ చెత్తల కట్టలతో ఆపాలని ప్రయత్నిస్తున్నారు.

మద్రాసు బస్సుల గోలల మధ్య ఓసారి "శ్రీ శ్రీ ఇప్పుడు వ్రాస్తున్న క్రొత్తవాటికి ప్రజలు ఇంకా అలవాటు కాలేదే. ఇంకా యీ సర్రియలిజం తెస్తే అసలు గాభరా పడి చదవడమే మానేస్తారేమో!" అన్నాడు చెలం. *man of little faith.*

శ్రీ శ్రీ ఏం జవాబు చెపితేనేం! మానవజాతిని ఉద్ధరించడానికి కొత్త మతాన్ని కనిపెట్టిన ప్రవక్తవలె చిరునవ్వు నవ్వాడు. తన వ్రాతల అంగీకారాన్ని పొందేందుకు ఇరవైయేళ్ళ తర్వాత ఇంకా ఆశ వదలక కాచుకొనివున్న చెలం మానవత్వం మీద శ్రీ శ్రీ కి వున్న గాఢవిశ్వాసాన్ని చూసి తలవొంచాడు.

శ్రీ శ్రీ కవిత్వాన్ని *analyse* చేసి, ముక్కల కింద వత్తిచూపి, కవి, మనిషి శైలీ, భావం, కవిత్వం, ఛందస్సు, ఎదిరింపు, కొత్తపోకడలు, పాత *Influences* అంటో వాటి శ్రేష్ఠత్వాన్ని *explain* చెయ్యడానికి చెలానికి అధికారమూ, అర్హత లేవు. చెలానికి విమర్శ చాతనైతే, కొత్త వ్రాతల్ని పాత పత్రికల్లో చీల్చి, చెండాడి గొప్పతనం లేదని నిరూపించి, ఘనత సంపాయించి, సంవత్సరానికోసారి నిండు భోజనాలుచేసే ఒక డజన్ సారస్వత, కళా, నాటక, నృత్య, గాన, సినిమా పరిషత్తులలో సభ్యత్వం, ఏమో అదృష్టం అపూర్వంగా కలిసివస్తే జాయింటు సెక్రటరీకూడా సంపాయించేవాడు కాదా!

శ్రీ శ్రీ పుస్తకం కొని తీరికగా చదవండి, పద్యం పదిసార్లు చదవండి. ఏమీ అర్థం కాలేదా – ఏ యువకుడికో, భిక్షుకుడికో, *death-bed present* గా పంపండి. పారెయ్యకండి. అంతకన్నా దాచుకోకండి. తెలుగు కవిత్వాన్ని ఖండించి, దీవించి, ఊగించి, శాసించి, రక్షించే అపూర్వశక్తి మీచేతులో పుస్తకం, *pass it on.*

పదేళ్ళు ఆగండి, ఈ లోపల ఆస్తిసంపాదించడం, పిల్లల్ని కనడం, ధరలు హెచ్చడం

కాక జీవితంలో ఇంకా ఏమన్నా మిమ్మల్ని అమితంగా *influence* చేసినవి జరిగివుంటే మళ్ళీ కొత్తకాపీ కొని శ్రీ శ్రీ పద్యాల్ని చదవండి. అప్పుడన్నా అర్థమౌతుందేమో.

స్వయంగా చదవండి. చదివిం తర్వాత శ్రీ శ్రీ ని చూడాలనిపిస్తే స్వయంగా చూడండి. ఎవరి అభిప్రాయమూ అడగకండి. ముఖ్యంగా కవి అనేవాళ్ళే–చెప్పినా వినకండి.

(3)

కవిత్వపు కాలం అంతమయింది. నగలూ, అపురూపపు కళలూ, సూర్యకిరణాల్ని ఎరగని అందాలూ గతిస్తున్నట్టే కవిత్వమూ గతించింది. కవిత్వానికి కూడా తన ప్రయోజనం తానే చెప్పుకోవలసిన గతిపట్టింది. "ఈనాటి కవిత్వమంటే ఏమిటి? ఎందుకు వుంది? ఏం చేస్తోంది?" అని దిజ్ఞ్మరించి అడిగే తెలుగు ప్రజలకు శ్రీ శ్రీ కవిత్వం ప్రత్యుత్తరం. కొద్ది రోజుల్లో నేడు విర్రవీగేకవులు ప్రతి ఒక్కరూ శ్రీ శ్రీ నీడకింద నుంచుని తమ ఉనికిని సమర్థించుకోవలసిన గతి వొస్తుంది.

చెప్పుకో తగిన ఒక్క కవీ మన కృష్ణశాస్త్రి ఉన్నత హిమాలయ శిఖరాల్లో కురిసిన కవితా వర్షం పాయలై, దేశాలవెంట ప్రవహించి చివరకు పైడుకాలువల్లో కుళ్ళుతున్న సమయాన, తన భీషణాతపజ్వాలలతో ఆవిరి పొగలు ఆకాశ మార్గాన విహరింపజేసి, రక్షించాడు శ్రీ శ్రీ.

ఎవరినించి దొంగిలించామో వాళ్ళని క్షమించడం కష్టం

కృష్ణశాస్త్రి పద్యాలు చదివి, అర్థం విడదీసి, "ఏది గొప్పతనం చూపు"మంటే చూపలేకపోయినాను పూర్వం. శ్రీ శ్రీ అగ్గిపుల్లలోనూ, కుక్కపిల్లలోనూ కవిత్వం చూపమంటే చూపలేను ఈనాడూ.

అగ్గిపుల్లనంక–ముఖ్యం పుచ్చిన అగ్గిపుల్లనంక చాలాసేపు చూడమంటాను.

కుక్కపిల్లని–ముఖ్యం తల్లిచచ్చిన దిక్కులేని గజ్జికుక్క పిల్లని పెంచమంటాను.

మెరీనాలో గాలిలో ఊగే (రేడియోలేని రోజులవి) *flower-bed* పుష్పశయ్య కేసి చూస్తున్న నన్ను చూచి, "ఈ పువ్వులు పాడు పువ్వులు! ఎక్కడ చూసినా రోడ్డు ప్రక్కన అంతా ఈ పువ్వులే" అని నన్ను నిందిస్తున్న మిత్రుడికి ఏం జవాబు చెప్పగలిగాను.

"ఏమిటి వంతెన మీద నుంచుని చూస్తున్నావు?"

"సంధ్య కేసి."

"ఎవరు ఆమె?"

అంటే ఏం మాట్లాడగలిగాను?

పాత పదాలు, డిక్షన్, వర్ణనలు, అలంకారాలు, ఛందస్సు, ఉపమానాలు, పద్ధతులు, ఆచారాలు కవిత్వంలోనే, జీవితంలోనే ఇంక మళ్ళీ లేవకుండా వాటి నడ్డి విరక్కొట్టాడు శ్రీశ్రీ.

"ధ్వంసం చేసి రోడ్డు వేశాడు –"

"పదండి ముందుకు పదండి తోసుకు –" అంటున్నాడు.

తాము వేటిని ఎదిరించలేక ప్రతిదినమూ లొంగిపోతున్నారో, ఆ నిరంకుశాధికారుల నెత్తిమీద నాలుగు దెబ్బలు కొట్టాడని యువకులు చలంమీద చూపే అభిమానం చాలదు శ్రీ శ్రీ కి. తామూ యింకో నాలుగు దెబ్బలు కొట్టగల శక్తిని తెచ్చుకోమంటున్నాడు మనుషుల్ని.

శ్రీ శ్రీ ధ్వంసం చేసిన పాత ఛందస్సుల్లోంచి పాత మూలుగులూ, *serenadings* మూర్ఛలూ, వేదాంతాలూ, మత్తులూ పోయి – దేశాలకి ఉత్సాహాలకి కదిలిపోయే యువక సైన్యాలకి, నూతన యుగ నిర్మాతలకి *background music* కింద *marching band* కింద, కొత్తరక్తాన్ని కదను తొక్కించే సంగీతం వినపడ్డంలేదా, శ్రీ శ్రీ గీతాల్లో: వినపడకపోతే –

"ఎముకలు క్రుళ్ళిన, వయస్సు మళ్ళిన సోమరులారా చావండి!"

ప్రపంచం ఎట్లా పోతేనేం? మీ కెందుకులెండి.

"అదృష్టవంతులు మీరు... వడ్డించిన విస్తరి మీ జీవితం."

ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, రక్షకభట వర్గాలు, చెరసాలలు, ఉరికొయ్యలు, భావ కవిత్వం ఇవన్నీ మీ ప్రియమిత్రులు. యుద్ధాలనించి, ముష్టివాళ్ళనించి, విప్లవాలనించి, అనాథల నించి, అశాంతి నించి, సత్యాన్నించి మిమ్మల్ని కాపాడుతారు వీళ్ళు.

వీళ్ళందరి అధ్యక్షుడూ మీ దేవుడు. మీ డబ్బుకి దాసుడు. మీ వంగి పూజలకీ స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగభక్త పరాధీనుడు.

ఇన్ని బాంబులు కురుస్తున్నా, ఇన్ని మర ఫిరంగులు మోగుతున్నా, ఇన్ని చెరసాలలు నిండుతున్నా, ఇన్ని విప్లవాలు జరుగుతున్నా ఇంకా విశదం కాదా మీకు – పాత పద్ధతులు, విశ్వాసాలు, ధర్మాలు అన్నీ ఓ మూల నుంచి కూలిపోతున్నాయని!, ఇంక లాభం లేదనీ మీ ఆటలు యింక సాగవని!

ఈ విధ్వంసం అనంతరం నవ ప్రపంచ నిర్మాణ కర్తల ఉత్సాహాలతో కంఠం కలిపి పాడుతున్నాడు శ్రీ శ్రీ.

ఏ లోకంలో అన్యాయాలు, అధికారాలు, ఏడుపులు, క్షామాలు, యాచకా, క్షుద్ర కవిత్వాలు, శిక్షణలు, *scandals* లేని ఆలోకాన్ని *dream* చేస్తున్నాడు యీ కవి.

మీ ఆనందంకన్న ఇతరుల క్షోభ సంతృప్తినిచ్చే మీకు, నరకమంటే అట్లాంటి లోకం.

శ్రీ శ్రీ ఎందుకు నచ్చుతాడు?

ఇంకా రాత్రి చీకట్లో, లోకం నిద్రలో భయంకర స్వప్నాలు కంటో, దీనంగా పలవరించే సమయాన ఉషాగమనాన్ని గుర్తించి స్వాగతమిచ్చే వైతాళికుడు శ్రీ శ్రీ.

దేవుడు, అధికారాలు, పాతర్లు, సౌఖ్యాలు, నీతులు, స్వర్గం, మర్యాదలు మూటకట్టుకుని కులికే మీకు అర్థంకాని బాధ, మరణం, దరిద్రం, అవిశ్వాసం, అశాంతి ఇవన్నీ అర్థంకాక గట్టిగా సృష్టినే ప్రశ్నిస్తున్న యువకుల లక్షకంఠాల్నీ ఏకం చేసి పలుకుతున్నాడు శ్రీ శ్రీ.

మీ కెందుకు లెండి. పట్టుదిళ్ళలో తలలు దూర్చి, భాగ్యవంతుల పాలిటి ఈశ్వరుడిమీద స్తోత్రశ్లోకాలు చదువుతూ — ''*All is well with the world*'' అనుకుంటో నిద్రపోండి.

నిర్భాగ్యులం కొందరం మాకు —

''అన్నీ సమస్యలే, సందేహాలే.''

''ఏవో, ఏవేవో, ఏవేవో, ఘోషలు వినబడుతున్నాయ్! గుండెలు విడిపోతున్నాయ్?''

మీకు కవిత్వం కావాలా?

అదుగో ఆ మూల పాతగోరీలకేసి మొహాలు తిప్పుకొని నగిషీలు చెక్కుతున్నారు — పాత పదాలకీ, ఊహలకీ చిత్రికలుపట్టి — ప్రేయసి మొల్లకన్నులమీద పద్యాలు అల్లుతున్నారు — రామాయణాలూ, శర్మిష్ఠలూ, వృద్ధ మునులు వ్రాసి అర్పిస్తున్నారు, ''భారతి''కి నైవేద్యంగా.

వాళ్ళలో చేరండి. వాళ్ళ ధైర్యవచనాలను విని మళ్ళీ నిద్రపోండి.

''రాబందుల రెక్కల చప్పుడు పయోధర ప్రపంచ ఘోషం. ఝంఝానిల షడ్జధ్వానం'' విని తట్టుకోగల చేవ వుంటే ఈ పుస్తకం తెరవండి.

బెజవాడ,
17—7—40

చలం



మహాప్రస్థానం

అంకితం

(కొంపెల్ల జనార్దనరావు కోసం)

తలవంచుకు వెళ్ళిపోయావా, నేస్తం!
సెలవంటూ ఈ లోకాన్ని వదలి...

తలపోసిన నీ నీ కానరానిదై పోగా,
పరివేదన పలుకులు బతుకులు కాగా,
అటు చూస్తే, ఇటు చూస్తే పరదా
చిరునవ్వుల, చీకటావల ఇవతల-
మలిచిన తనం, తలకు తనం నీ
సుదీర్ఘమౌన స్వప్నమయాన గాఢంచేస్తే
ఆటు పోతే, ఇటు పోతే ఏంటా
అనాదరణాల, అవమానాల చూపే,
పక్క త్రోవ నీ వీధులకని, పాండ్యాలకని
వెళ్ళి వెళ్ళి ప్రశ్నిస్తూ వెళ్ళిపోయావా, నేస్తం!
తలవంచుకు వెళ్ళిపోయావా, నేస్తం!

కాంగ్రెసు జ్వాలకులనవే పెనవేసే
స్వాతంత్ర్యం ఆకాంక్ష అవలి తీరాలకు
తలవంచుకునే వెళ్ళిపోయావా, నేస్తం!
పలుకన్నులనే పరీక్షలనే చేస్తూ...

అది కదా కవనా పోకడలన్నీ
ఆనేతా నేత నిర్బంధపు బాధ,
పాంటు షర్టుల్లో కరడుగట్టినా
సంచితాల బిగబట్టింపుల పొసగక
అంధ భావంత తెలంగు సామర్థ్యం
దేశ్య పదపుష్పం ఉయ్యాల వెల్లువైనది, సత్యం!
ఎంత అన్యాయం పడుతున్నది, సత్యం!
ఎన్ని అలలు నా తీరాన [illegible]
ఎన్ని కలలు నా కళ్ళల్లో తొలిగి కరిగిపోయాయి.
అన్నీ అన్నీ నేనా, సత్యం!
ఎంత భావుకతలో నేను మరువను, సత్యం!

వసంతపు దినం మన సొంతం
నిన్నగాక మొన్న మాట్లాడ బోన్నట్లే ఉంది!
పాతికేళ్ళ నిన్న సాహిత్య పరిచయము
కలసిన వారింటి నా నిధి
కనుక కుంటి కదల హేమంత ప్రసంగల్లోన
నిలువు ప్రశ్నలం నిలబెట్టి మనం
"కవిత" సంపుటం ప్రచురణ చేసిన

జ్ఞాపకం ఉందా?
చిన్నప్పుడు సముద్ర తీరాన కూచుని
అన్నీ మరిచి గుజ్జనగూళ్ళు కట్టించా?
నాతో వున్నావని సర్వస్వమూ ఇచ్చానని,
ఆకలీ, నిద్ర వదిలేసి;
ఎక్కడ ఉన్నామో, ఎక్కడకు పోతామో తెలియని
ఆవేశంలో,
మనక్కులను ఆకాశాన్నులను తెల్పిగా
ఎక్కడికో పోతున్న మనిద్దరం
రెక్కలు విప్పి నిలువెత్తు ఆకాశం
ఎన్నెన్ని కలలు వృత్తాన్ని సమాధించింది,
ఎన్నెన్ని కన్నీటి చుక్కల కరిగించింది,
కలలను పోగులుగా, దారాలుగా కలిపి,
కలిపేందుకు, కట్టుకుందాం మనిద్దరం!
మనసుకు నిన్ను నిత్యానందంగా మలిచి,
ఇంటికి చేరుకున్న నాలుగు చేతులూ కలిసి,
మరొక్కసారి గుండె గూళ్ళను,
గుండెలలో గుడిలా ప్రేమను నిలిపి,
మన ఇంటిలో ప్రేమ తత్వాన్ని

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ఎంత మోసగించుకుంటున్నా [illegible]!

ఎవరు [illegible], నేస్తం! [illegible],
[illegible]!
[illegible]!
[illegible]!
[illegible]
[illegible]!
[illegible]
[illegible]!
[illegible]!
[illegible]!
ఎవరికి కావాలి, నేస్తం!

ఏమనుకుని పోతావేం మిత్రమా?
ఎవ్వరూ నిన్ను స్మరించుకోరు కదా!
ఎవరికి కావాలి, నేస్తం! నువ్వు
కాలికం మాత్ర ఒక మాంసపు ముద్ద అయితే,
తనవారిని గుర్తించని నిన్ను తలుచుకుంటే!
అందరికీ నిన్ను మంచిగా చూస్తే, నిజం తెలిస్తే!
ఎవరికి కావాలి నీ నేస్తం?
ఏమనుకుని పోతావేం మిత్రమా?
మా మరణ వార్తలు మా మాటలు!
మా మరణాల మీద ఆకలి తీర్చుకుంటున్నారు!
మా కాళ్లకు చెక్కిన ముద్రలు,
మా నెత్తిన కాయలు కాచే!
మనిషిని మిత్రమా తెలుసుకో కాదు!

లేదు, నేస్తం! లేదు...
నా హృదయం మనిషిని వదలలేదు!
నిరుపేదల కన్నీళ్ళ జలాశయం
నా నవ్వులనే నిర్మించుకున్నాను!
ప్రతి కోరిక తపస్సు మరుపు రాని తెలుసు,

భయం వేసినవే అయినప్పటికీ!
నీ సాహసం ఒక ఉండాకారం!
నీ జీవితమే ఒరవడి!
నిన్ను నడచిన సోపానం
నేడు ఇంకా మానక తప్పదు.

కావున నా నిరాశామయ లోకంబులో
కదన శంఖం పూరిస్తున్నాను!
ఇక్కడ నిలబడి నిన్ను
ఇలాగ ఆవాహనం చేస్తున్నాను!
అంకుశాలు మహాభినవాస్త్రం!
ఆవేశించుము నాలో!
ఇటు రాదు నీ కోసం
ఇదే నా మహాప్రస్థానం!

—1938

—•—

మహాప్రస్థానం 7

మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!

కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,
హృదంతరాళం గర్జిస్తూ—
పదండి పోదాం,
వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం?

దారి పొడుగునా గుండె నెత్తురులు
తర్పణ చేస్తూ పదండి ముందుకు!
బాటలు నడచీ,
పేటలు కడచీ,
కోటలన్నిటిని దాటండి!

నదీ నదాలూ,
అడవులు, కొండలు,
ఎడారులా మన కడ్డంకి?

పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం, పైపైకి!
ఎముకలు క్రుళ్ళిన,
వయస్సు మళ్ళిన
సోమరులారా! చావండి!
నెత్తురు మండే,
శక్తులు నిండే
సైనికులారా! రారండి!
"హరోం హరోం హర!
హర! హర! హర! హర!
హరోం హరా" అని కదలండి!
మరో ప్రపంచం,
మహాప్రపంచం
ధరిత్రి నిండా నిండింది!

ప్రశాంతి సౌందర్యం!
ప్రశాంతి ప్రోత్సాహం!
ప్రత్యూషం వలె పొంగిపొర్లింది!
భావ వేగమున ప్రసరించింది!
వర్షాకాల ప్రవాహాల ప్రళయఘోష వలె
దిశ దిశ దిశ దిశల విరబూసిన ప్రకృతి!
ప్రశాంతి,
ప్రశాంతి,
ప్రశాంతి సౌందర్యం!
కనువరదేశ సౌర ప్రపంచపు
కణకణ మండే ప్రేమాగ్ని?

ఎగిరి, ఎగిరి, ఎగిరి పడుతున్నవి
ఎనెన్నో పక్షుల మేఘమ్ములు!
తిరిగి, తిరిగి, తిరిగి సముద్రంలో
జల ప్రవాహాల నాట్యం చేస్తున్నవి!
సల సల క్రాగే పవనాలా? కాదది
ఉష్ణ రక్త ప్రవాహం!
తరగ సముద్రమా,

నయాగరా వలె
ఉరకండీ! ఉరకండీ ముందుకు!
పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
మరో ప్రపంచపు కంచు నగారా
విరామ మెరుగక మ్రోగింది!

త్రాచుల వలెనూ,
రేచుల వలెనూ,
ధనంజయునిలా సాగండి!
కనబడలేదా మరో ప్రపంచపు
అగ్నికిరీటపు ధగధగలు,
ఎర్రబావుటా నిగనిగలు,
హోమజ్వాలల భుగభుగలు?

— ० —

12-4-1934

జయభేరి

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!

నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రు వొక్కటి ధారపోశాను!

నేను సైతం
భువనఘోషకు
వెర్రిగొంతుక విచ్చి మ్రోశాను!

× ×

ఎండకాలం మండినప్పుడు
గబ్బిలం వలె
క్రాగిపోలేదా?

వానకాలం ముసిరిరాగా
నిలువు నిలువున
నీరు కాలేదా?

శీత కాలం కోత పెట్టిన
కొరడా దెబ్బ,
ఆకులేని కొమ్మ కేకలు!

× ×

నే నాకలి
నిద్ర పోతే-
చంద్ర కిరణాలు, తారకాపుష్పాలు, వంటకాలు
కోసుకు తింటా
కోర్కె తీరా!

నింగి నుంచి జారిన మంచు
రంగు రంగుల పుష్పాన్ని
రాత్రి, నెమలి ద్రొక్క తెంచుకుని
నేల తెరిచాను!

పక్షుల్ని పట్టి తెచ్చాను,
నిద్రపోతు చిత్తగి
మనోప్రపంచం పగిలింది ప్రకృతిస్వరం!

× ×

నే నొక్కణ్ణి ధాత్రినిండా
నిండిపోగా -
నా కుహూరుత శీకరాలే
లోక కుంభాల ఉద్ఘాటాలై
ఆ కుహూరుతాన్ని ఉగ్గడిస్తాయి!

x x

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను!

నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను!

నేను సైతం
భువనభవనపు
బావుటానై పైకిలేస్తాను!

— o — 2-6-1933.

ఒక రాత్రి

గగనమంతా నిండి, పొగలాగు క్రమ్మి
బహుళపంచమి జ్యోత్స్న
భయపెట్టింది నన్ను

ఆకాశపు టెడారిలో సంచరిస్తాం, ఒంటెను!
ఈ రేయి రోదసిలో ఇసుక తుఫాను!

గాలిలేక సముద్రాన కదలని నావల్లా
భ్రాంతి కన్నులలో కన్నీరు కదులుతున్నాయి!

నలుపు, తెలుపు నానాల సాగరాలు!
కంఠశ్రీ పరిమళాలు కనబడని గానం!

ఆకాశపు టెడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి!

విశ్వమంతా నిండి, పెనుభూతాకృతై-
బహుళపంచమి జ్యోత్స్న భయపెట్టింది నన్ను!

—o—

12-8-1933

గంటలు

పల్లెటూళ్లలో, పట్టణాలలో,
[illegible], [illegible],
[illegible], [illegible],
[illegible], [illegible],
ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తూ
గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గంటలు! గంటలు!
గణగణ గణగణ గణగణ గంటలు!
గణగణ గణగణ
గంటలు! గంటలు!

[illegible], [illegible],
[illegible], [illegible],
[illegible], [illegible],
[illegible], [illegible],
[illegible], [illegible]
గంటలు! గంటలు!
గంటలు! గంటలు!

సింహము వాహనము, సింహిణి వాహనము,
హ్రీంకారి వాహనము, ఓంకారి వాహనము,
శంఖముల వాహనము, సర్పముల వాహనము,
గ్రామాల ముంగిళ్ళు, పట్నాల ముంగిళ్ళు,
[illegible] ముంగిళ్ళు, [illegible] ముంగిళ్ళు

గణగణ ఘణఘణ
ఘణఘణ గణగణ
గంటలు! గంటలు!
గంటలు! గంటలు!

తల్లాడకు, తల్లడిల్లకుమా,
తొందరపడకుమా, [illegible],
దేవుని గుడిలో, బడిలో, మడిలో,
[illegible],
[illegible], [illegible]
గంటలు! గంటలు!
గంటలు! గంటలు!

ఉత్తర మందమూ, పశ్చిమ మందమూ,
ఉకవలసు నందమూ, ప్రళ్య మందమూ,
వెన్నెల వాసమూ, పాకిప వాసమూ,
మంద్ర బెంగలు, జాలీలు, సవలు,
ఇప్పుడూ, అప్పుడూ, ఎప్పుడూ మ్రోగెడు

గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గంటలు! గంటలు! గంటలు! గంటలు!
గణగణ గణగణ గంటలు! గంటలు!
గణగణ గంటలు!
గంటలు! గంటలు!

(E.A. Poe వ్రాసిన The Bells కనుసరణం)

— o — 18.2.1934

ఆకాశ దీపం

గదిలో ఎవరూ లేరు.
గది యింకా నిశ్శబ్దం.
సాయంత్రం [illegible].
గదిలోపల [illegible].
[illegible]
[illegible]
[illegible]
[illegible].
గదిలోపల [illegible].
[illegible]
[illegible]
[illegible]
[illegible].

[illegible]
[illegible]
[illegible].
[illegible]
[illegible].



ప్రేమ తపన చలన త్రాసుకొని
పలు దిక్కుల చూస్తున్నది.
ఆకలి వాసనల
సింహాసనం నిలు చూస్తున్నది.
కన్నె గంతులు వాన
నెత్తుటి నాల్కలు చాపుతున్నది.
ప్రేమ తపన నిలువ
పలు దిక్కుల చూస్తున్నది దేం.

ఇక మిత్రులారా ఆ దీపం
ఆకాశ ఛాయల చూస్తోంది.
తొకాని తెరలు తీసింది.
(నీలాల నాటకం వెన్నెల సాగనికల)
ఆకాశ చాల ఆకలి చూపుల చూసింది.
అవి తొలగింది తాపం, దీపం.
ఆకాశ చాల ఆకాశనగానం తీసింది.
దీపం ఆరి తొలగింది.
చీకటి మాటి తొలగింది.

— • — 7.3.1934

ఋక్కులు

21

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా—
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!

రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా—
నీ వేపే చూస్తూ ఉంటాయ్!
తమ లోతు కనుక్కోమంటాయ్!

తలుపుగొళ్ళెం, హారతిపళ్ళెం, గుర్రపుకళ్ళెం—
కాదేదీ కవిత కనర్హం!
ఔనౌను శిల్ప మనర్ఘం!

ఉండాలోయ్ కవితావేశం!
కానీవోయ్ రసనిర్దేశం!
దొరకదటోయ్ శోభాలేశం?

కళ్ళంటూ ఉంటే చూసీ,
వాక్కుంటే వ్రాసీ!

ప్రపంచమొక పద్మవ్యూహం!
కవిత్వమొక తీరని దాహం!

—o—

14.4.1934.

అవతారం

యమునని మరిపించు బురదా గుంటలు
మబ్బు హాయిన
ముసొబ్బుతాయి!

నరక బురదపు జాలిల మబ్బులు
గాలుల త్రెంచుకు
ఉరితి పట్టాయి!

ఉరుము సూర్యుని సప్త హయములు
సురగా వెళ్ళి
పరుగా పెట్టాయి!

కనక దుర్గా వంక సింహం
ఉగాల కొండక్కి
ఆవు తింటుంది!

ఇంద్ర దేవుని మరపు మేఘ
ఘీంకర స్వా
గాన్ని తెలిపింది!

సంధ్యాకాశపు రంకె వేస్తూ,
సంగీతాలను
కలిపి గెంతేరా!

అది సాకార వేళ వెన్నెల
ఘుమ ఘుమిస్తూ,
కౌర సాగాలి!

పుడమి తల్లికి
పురుటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురింపించాయి!

— o —

14.4.1934.

కూటి కోసం, కూలి కోసం,
పట్టణంలో బ్రతుకుదామని –
తల్లి మాటలు చెవిని పెట్టక
బయలుదేరిన బాటసారికి,
మూడు రోజులు ఒక్కతీరుగ
నడుస్తున్నా దిక్కు తెలియక –
నడి సముద్రపు నావ రీతిగ
సంచలిస్తూ, సంశయిస్తూ,
దిగులు దిగులుగ, దీన దీనంగ
తిరుగుతుంటే –
చండ చండం, తీవ్ర తీవ్రం
జ్వరం కాస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే –
మబ్బు పట్టీ, గాలి కొట్టీ,
వాన వస్తే, వరద వస్తే,
చిమ్మ చీకటి క్రమ్ముకొస్తే
దారి తప్పిన బాటసారికి
ఎంత కష్టం!

కన్నీ సాగరం దాటి పోయిన
చెన్నై ఊహల్లో తెల్లి పిలుపు
చెలకం తొంగ్రాడా...?

ఒంటి నిస్పుల వాగు కన్నుల
వెంకి తాకై కలం వెర్రి,
గుండె సూరాలు గుండ్ర నవ్వే
కలే కేతన దిద్దుకుంటున్న,
దారి, నన్ను దాటి తోడుక
గుండె లోతని కూలుపాలేక,
తన్ని రెక్కు నన్ను ఉండకుం
కన్నుతుందం నిండు వేదన,
చెప్పు పొక్కని ఊరు పువేలా
తేలు బల కలయింది, నిలువరించాల—
తన్నిదే,
వెన్నల్లే,
చన్నెల్లే సాగుతారు
వెంట కన్నుం!

ఒకని ప్రపంచాలను కలిపి చూపుచు!
ప్రకృతి మాతృక లోన గీతాలు
భూతల రంగంలో;
నాన వెలిగే సముద్రాల ఒక
వెన్నెల్లో మెరిపించి;
నీలి గగనాన వెలుగుల దీపాల
కాంతి కురిపించి;
విరిసిన సముద్రాల సరస సంగీ
నీల గగ్గ్ర వెత్ర [illegible]ంచి;
సాయంత్ర [illegible]
[illegible] [illegible]ంచి!
[illegible]
నిలువ [illegible] కరిగించి!

—ః— 18-5-1934

ఆశాదూతలు 27

స్వర్గాలు కరిగించు, స్వప్నాలు పగిలించు,
రగిలించు రక్తాలు, రాజ్యాలు కదలి-
ఒక గీతి వినబడెను నాకు!
పాపాలు పండించు, శాపాలు మండించు,
కాలిన నిప్పులు రువ్వి, విలయాల విప్ల-
వపు జ్యోతి కనబడెను నాకు!
ప్రాకారములు దాటి, ఆకాశములు మీటి,
లోకాల ఘూర్ణాల మోగాల ఘూర్ణించు,
ఒక నినాదం!

సింహాల గర్జనలు, సంద్రాల ఘోషలు,
సాంద్ర బృంహిత చక్ర నినదించు ఒక
పదఘట్టన!

మానవ జాతి సామ్రాజ్య దుర్గాల, కలి
యుగాన్ని కూలగూల్చె, కదలించె, రగిలించె
ఓ ప్రజాకవీ, శంఖము పూరించె ప్రాణం!

—o— 1-6-1934

భూతాల్నీ, యజ్ఞోపవీతాల్నీ,
వైప్లవ్యగీతాల్నీ నేను!
స్మరిస్తే పద్యం,
అరిస్తే వాద్యం,
అనలవేదికముందు అస్త్రనైవేద్యం!

లోకాలు, భవభూతి శ్లోకాలు,
పరమేష్ఠి జూకాలు నా మహోద్రేకాలు!
నా ఊహ చాంపేయమాల!
రసరాజ్యడోల!
నా ఊళ కేదారగౌళ!

గిరులు, సాగరులు, కంకేళికా మంజరులు,
ఝరులు నా సోదరులు!
నేనొక దుర్గం!
నాదొక స్వర్గం!
అనర్గళం, అనితరసాధ్యం నా మార్గం!

1-6-1934

—— o ——

శైశవ గీతి 29

పాపం, పుణ్యం, ప్రపంచమార్గం—
కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీ ఎరుగని పూవుల్లారా!
అయిదారేడుల పాపల్లారా!

మెరుపు మెరిస్తే,
వాన కురిస్తే,
ఆకసమున హరివిల్లు విరిస్తే
అవి మాకే అని ఆనందించే
కూనల్లారా!

అచ్చటి ఇచ్చటి కథలను వింటూ
ఎచ్చటికో ఎగిరే పోతూ ఉన్న,
ఓలమ వోస్తూ ఎగురుచు పాడే
పిట్టల్లారా!
పిల్లల్లారా!

గరికపచ్చ మైదానాల్లోనా,
తామర పువ్వుల కొలనుల లోనా,

పంట చేలలో, బావుల్లోనూ నూతుల్లో,
పండ్రి సంతల్లో, పల్లె తోటల్లో,
దేవాలయాల్లో, కవి ప్రాంగణాల్లో,
నాటక ప్రదర్శనల్లో, సంబరాల్లో,
ఎక్కడ చూసినా అక్కడ మాతో
విశ్వరూపాలు విశాల స్వరూప
దర్శనమిచ్చి
నా మనసు నిండా!

అహో, అహో సమస్త విశ్వం!
అహో ఋతువు ప్రాక్పశ్చిమాలు!
ఆకసంలో మెరుపులు తీరుసు
కత్తి నాట్యం చిత్ర ప్రపంచములు!
జలచర్య ఆర్తి నసంధ్యాకాలం
సంధ్యాసమయం తెలుగుదనం,
కలల వృక్షాల శిల్పకళం
స్త్రీ త్రిశూలం కదిలాడి,
పిల్ల, పసివాళ్ళు, ముసళ్ళు, పెద్దలు
నిండు మైనే నడిచే కాలం,

[illegible],
[illegible],
[illegible]
[illegible]
[illegible]!
దురాఘాతాలే [illegible]
[illegible]!
ఎప్పుడు కూడా దురాఘాతాలే
[illegible]!
[illegible]
[illegible],
[illegible]
[illegible]! ఇది
[illegible]!

[illegible]
[illegible],
[illegible]
[illegible],

ఎంతెంతగా దూరాన్నుంచి ఊరుపుల
తరతరే గాంచిన [illegible] విసర్లు,
ప్రయాణ దీపాల కరాల [illegible]
నెల మిన్నుల, వెన్నల బాటసార్లు,
పాతాళాన్ని దాటి సాగి
వైభవాన ఈ లోకాల [illegible],
సాంధ్యాలతో, కెరటాలతో, ఆ
గ్రహాంతరాల నీలి శిఖల [illegible],
మెరిసే తారల సర్లు మిణుగురు
నవ బాష్పంపై నర్తకిల్లారూ?
ఓ లవస్తారా!
ఆ లవస్తారా!
ఏది నా తీరం, ఎందుకో?

—o— 9-6-34

అవతలి గట్టు

— ఇవేమిటీ వింత భయాలూ?
— ఇంట్లో పకరి!

— ఇవేమిటీ అపస్వరాలూ?
— చెరింద పొగ!

— అవేమిటీ రంగుల నీడలూ?
— పాప్రా, ప్రకృతీ!

— ఎవరికి తెలియని దారి?
— అవతలి గట్టుకు!

—o— 16-6-34

సాహసి 34

ఎగిరింపకు ఊహా విహంగాలను!
కదిలింపకు సుప్త భుజంగాలను!
ఉండనీ,
సుప్తిన్ తమ మాయలందూ!
మనసా నర్తించూ!

అంతరాళ హృదంతర
ప్రాంతరాలనా నీ విహారం?
ముళ్ళదారినా నీ సంచారం?

పలికింపకు మదన మృదంగాలను!
వెరపింపకు శాంత తరంగాలను!
కావ్యదళంలో దీపం వెలిగించకు!
మంత్రనగరి సరిహద్దుల ముట్టకు!

— ० —

9-7-34

కళారవి 35

పోనీ, పోనీ,
పోతే పోనీ!
సతుల్, సుతుల్, హితుల్ పోనీ!
పోతే పోనీ!

రానీ, రానీ,
వస్తే రానీ!
కష్టాల్, నష్టాల్,
కోపాల్, తాపాల్, శాపాల్ రానీ!
వస్తే రానీ!
తిట్లూ, రాట్లూ, పాట్లూ రానీ!
రానీ, రానీ!

కానీ, కానీ!
గానం, ధ్యానం!
హాసం, లాసం!
కానీ, కానీ!
కళారవీ! పవీ! కవీ!

— • —

11-7-34

భిక్షు వర్షీయసి

దారి పక్క, చెట్టు క్రింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసలిముష్టిది
మూలుగుతూ, ముసురుతున్న
ఈగలతో వేగలేక.

